## ఎస్సారైటీ లో ముందస్తు మహిళా దినోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 7, ప్రభాతవార్త :




స్థానిక సాయి రాజేశ్వరి ఇన్సిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏబిఆర్ఎస్ఎం ఆధ్వర్యములో అహిలియా భాయ్ జన్మదినోత్సవం మరియు మార్చ్ 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తు మహిళా దినోత్సవాన్ని శుక్రవారం కళాశాలలో నిర్వహించామని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండు రంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఏబిఆర్ఎస్ఎం కో ఆర్డినేటర్ చిన్న సురేష్ బాబు (సివిల్ హెచ్.ఓ.డి) మాట్లాడుతూ అహిలియ భాయ్ జీవిత విశేషాలను క్లుప్తంగా తెలియజేసారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అహిలియా భాయ్ 19 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సైన్యమును ఎదిరించి మహిళలకు సమాజములో గౌరవమును సంపాదించిపెట్టింది అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి,కరస్పాడెంట్ వీర కళ్యాణ్ రెడ్డి లు మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

పీలేరు మార్చి 7 ప్రభాతవార్త:

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి చెందాడని ఎస్ఐ బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. పీలేరు మండలం రేగళ్ల పంచాయతీ నగిరి గ్రామానికి చెందిన కృష్ణయ్య(65) గురువారం బయలకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. బంధువులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద మృతి చెంది ఉండాన్ని బంధువులు గుర్తించారు. సమాచారం అందుకున్న పీలేరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

## ఛలో పిఠాపురం" - జనసేన నియోజకవర్గ సమావేశం



మైదుకూరు, మార్చి 07, ప్రభాతవార్త:

నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన ప్రత్యేక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తాతంశెట్టి నాగేంద్ర అధ్యక్షతన, పందిటి మల్హోత్ర ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా టీడీపీజనసేన సమన్వయ కర్త సుంకర శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పందిటి మల్హోత్రా "ఛలో పిఠాపురం" నినాదంతో జనసైనికులను ఉద్దేశించి పిలుపునిచ్చారు. ఈనెల 14న కాకినాడ జిల్లా పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని, మైదుకూరు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనసేన శ్రేణులు హాజరై సభను ఘనంగా చేయాలని కోరారు. సభ విజయవంతం కావడానికి నియోజకవర్గ నాయకులు సమిష్టిగా పనిచేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని తాతంశెట్టి నాగేంద్ర సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, శ్రీరాం వంశీ, గోగు భరత్, భూమిరెడ్డి సిద్ధాంత్, ఐటీ కోఆర్డినేటర్ వెంకటేష్, కరిముల్లా, పందిటి అజేష్, వీర మహిళలు సుజాత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## పన్ను బకాయిలు చెల్లించి అభివృద్ధికి సహకరించండీ



బద్వేలు అర్బన్, మార్చి 7, ప్రభాతవార్త

బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని పూసల వాడ , శివానగర్ ,శ్రీ కృష్ణ దేవరాయ నగర్ మునిసిపల్ మరియు సచివాయాల సిబ్బంది కలసితో కలిసి కమిషనర్ నరసింహారెడ్డి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది చిన్నచిన్న రేకుల షెడ్‌లు మరియు తాత్కాలిక నిర్మాణాలు ఏర్పాటు చేసుకొని వేరే ప్రాంతాలలో నివాసం వుండటం ఇక్కడ పన్నులు చెల్లించడం లేదన్నారు. సుందరయ్య కాలనీ, ఐలమ్మ కాలనీ, మడకలవారిపల్లి, మహమ్మద్ కాలనీ ఇలా మొత్తం కలిపి 1800 వరకు ఉన్నాయన్నారు. అటువంటి వారందరి ఇంటికి మునిసిపల్ రెవిన్యూ సిబ్బంది నోటీసులు అంటించడం జరుగుచున్నదన్నారు. కావునా అటువంటి వారందరూ కూడా తక్షణమే మీ సచివాలయంలో గానీ, పురపాలక కార్యాలయం లో గానీ సంప్రదించి ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోవడంతో పాటు పన్ను బకాయిలు చెల్లించవలెనని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవలసినది గా విజ్ఞప్తి చేయడమైనదని కోరారు. ఈ కార్యక్రమములో కమీషనర్ తో పాటు మునిసిపల్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## హలో మాల చలో తిరుపతి విజయవంతం చేయాలి

పీలేరు మార్చి 7 ప్రభాతవార్త:



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎస్సీ/ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ క్రిమిలేయర్ పై సుప్రీం కోర్ట్ ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక తీర్పును రద్దు చేయాలని నేడు పీలేరు పట్టణంలోని ఫిరోజ్ కల్యాణ మండపంలో మాలమహానాడు అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ నెల 23హలో మాల చలో తిరుపతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తు నిర్వహిస్తున్నట్లు జె.ఎ.సి. అధ్యక్షులు దళిత రత్న "డాక్టర్"యమలా సుదర్శనం తెలిపారు మాలల ఉనికిని అనేక కుట్రలతో తగ్గించే పరిస్థితులు రాష్ట్రంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. అనేక అంశాలకు సంబంధించి సంఘటితం చేసి పోరాటాల కోసం సిద్ధం చేయాల్సిన పరిస్థితులు ఆసన్నమైనట్లు చెబుతూ అందులో భాగంగా 23 ఆదివారం తిరుపతి పట్టణంలోని నెహ్రూ మున్సిపల్ స్కూల్ గ్రౌండ్ నందు జరుగు మాలల సింహగర్జన సభ విజయవంతం చేసి పాలకులకు ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో జె.ఎ.సి. ప్రధాన కార్యదర్శి పూతలపట్టు ప్రభాకర్, చీఫ్ కోఆర్డినేటర్ మల్లారపు మధు, ఉపాధ్యక్షులు గుండ్లూరు ధన శేఖర్, ప్రచార కార్యదర్శి సి. చంద్రయ్య, వైద్యఆరోగ్యశాఖ జిల్లా అధ్యక్షులు అరపెంట లక్ష్మీ నారాయణ,మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,అధికార ప్రతినిధి శీగిదీ హరి,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య, రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరినడుగు సుభాష్,బద్దె భానుప్రకాష్, గుండా మనోహర్,మల్లెల మోహన్, యమలా చంద్రయ్య,ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు విఠలం వెంకటస్వామి, శివారపు సుధాకర్, ధనయ్య, రమేష్, శ్రీనివాసులు, తపాయి వెంకటేష్, దుబ్బా శ్రీకాంత్,మహిళా నాయకురాల్లు గుండ్లూరు రాజేశ్వరి, నాగేశ్వరి, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల విగ్రహాల ఆవిష్కరణ

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :



తిరుపతి నగర కార్పొరేషన్‌లో మున్సిపల్ కార్మికుల విగ్రహాల ఆవిష్కరణ హర్షనీయమని రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మున్సిపల్, కార్పొరేషన్‌ల్లో పారిశుద్ధ్య కార్మికుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. తిరుపతిలో మున్సిపల్ కార్మికుల శ్రమను గుర్తించి విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తిరుపతి కార్పొరేషన్ అధికారులు స్ఫూర్తితో ఇతర మున్సిపాలిటి, నగర పంచాయితీ, పంచాయితీల్లో అధికారులు స్పందిం చి కార్మికుల విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు.

## 3,4,5 తరగతుల విలీనాన్ని ఆపాలి

ఒంటిమిట్ట మార్చి 7 ప్రభాతవార్త



సంస్కరణల పేరుతో పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలల లోని 3.4,5 తరగతులను ఒంటి మిట్ట మండల కేంద్రంలోని ప్రాథమికపాఠశాలలో విలీనాన్ని ఆపాలని, ప్రాథమిక పాఠశాలగానే ఉంచాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠకశాల పెద్దకొత్తపల్లి పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ మద్దిరాల రమాదేవి తెలిపారు. శుక్రవారం కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాఠశాల విలీనాన్ని ఆపాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలు, చిన్నపిల్లలను అంతదూరం పంపేటపుడు రహదారులలో వాహనాల వేగం, రద్దీ దృష్ట్యా పిల్లలకు ప్రమాదకరమనీ, అంతదూరం పంపలేక కొందరు పిల్లలు బడి మానివేసే ప్రమాదం ఉందని తెలిపారు 3,4,5 తరగతుల విలీన ప్రతిపాదన విరమించుకోవాలనీ కోరారు. సమావేశంలో పాఠశాల యాజమాన్యకమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. తీర్మాన ప్రతిని మండల విద్యాశాఖ అధికారికి అందజేస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయుడు హరినాద్ రెడ్డి తెలిపారు.

## కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి డిఎల్

బ్రహ్మంగారిమఠం మార్చి 07 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తేదేపా సినియర్ నాయకులు శ్రీయపురెడ్డి శ్రీనివాసులురెడ్డి మామ కత్తెరపల్లి రామలక్ష్మిరెడ్డికి ఇటీవల కాలంలో ఆరోగ్యం బాగాలేక పోవడంతో ఆయనను పరామర్శించేదుకు మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి ఆయన స్వగృహంకువచ్చారు, ఆరోగ్యం పట్ల అడిగి తెలుసుకుని ఆయనకు ధైర్యం కల్పించారు. కార్యకర్తలతో పలకరించి వారి విషయాలను అడిగి తెలుసుకున్నారు వీరి వెంట మూడమాలపోలిరెడ్డి, భాస్కర్ రెడ్డి శ్రీరాములు పురుషోత్తం రెడ్డి, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 12న మహా ధర్నాను జయప్రదం చేయండి

బ్రహ్మంగారిమఠం మార్చి 07 ప్రభాతవార్త:

మండలంలోని సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మికుల డిమాండ్ల సాధనకై మార్చి 12న మహా ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గోవింద్, సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్ల మంది పేదలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారికి సొంత ఆస్తులు లేక చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు లేక పొట్టకూటి కోసం ఏ పని దొరికితే ఆ పనికి డిగ్రీ పీజీ చదువుకున్న విద్యార్థులు ఆటో భవన నిర్మాణ ఉపాధి హామీలకు వెళ్తున్నారని, ఆ పనుల్లో కూడా పోటీ పెరిగి చేతినిండా పని దొరకక సుధూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని వారు అన్నారు. కాబట్టి మన హక్కుల సాధన కోసం పేదలంతా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడింది కాబట్టి మన డిమాండ్ల సాధన కోసం మార్చి 12వ తేదీ బుధవారం విజయవాడలో మహా ధర్నా చేపట్టాం ఈ మహా ధర్నాలో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి పేదలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గురు బ్రహ్మాచారి, శ్రీనివాసులు, ఆంజనేయులు, అరవింద్ లు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 7, ప్రభాతవార్త :



గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సిఐ యుగంధర్ తెలిపారు. జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్‌లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి), ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలో ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డిఎన్సిసి, టూటౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## డ్రైవర్స్, వర్కర్స్ జిల్లా నూతన కమిటి ఎన్నిక

మదనపల్లె, మార్చి 7 ప్రభాతవార్త :

రాష్ట్ర ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కమిటీని శుక్రవారం ఏఐటియుసి కార్యాలయంలో ఎన్నుకొన్నట్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా సాంబశివ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటేష్(వాయల్పాడు), అధ్యక్షులుగా నాగేశ్వర్‌రావు(రాజంపేట), ఉపాధ్యక్షులు రమణ(రాజంపేట), చలపతి(పెనుములూరు), పెంచలయ్య(చిట్వేలు), కార్యదర్శిగా ముభారక్(మదనపల్లె), సహాయ కార్యదర్శిగా హరి(కోడూరు), శరత్(బి.కొత్తకోట), రెడ్డప్ప (మదనపల్లె), మల్లికార్జున(రాజంపేట), కోశాధికారిగా మస్తాన్(మదనపల్లె)ను ఎన్నుకొన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఆటోడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు.

## విశ్వం డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవం

కురబలకోట, మార్చి 7 ప్రభాతవార్త :




జ్యోతి ప్రజ్వళనచేస్తున్న ప్రిన్సిపాల్

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని విశ్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విశ్వం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ పథకాలు, వనరులు ప్రవేశపెట్టాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమెన్ ఎన్‌పోర్స్‌మెంటు కోఆర్డినేటర్ అనురాధ మాట్లాడుతూ ఈ ఏడాదిలో సెలరేట్ యాక్షన్ అనే టీమ్‌తో వస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధికి మనరులు తదితర వాటిపై వేగంగా అమలు చేయాలని దీని ద్వారా తెలిపారు. అనంతరం మహిళలు కేక్‌నుకట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించాలి

కురబలకోట, మార్చి 7 ప్రభాతవార్త :




సన్మానిస్తున్న దృశ్యం

మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణించాలని విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తాలూకా ఎస్ఐ గాయత్రి మాట్లాడుతూ మహిళలు హక్కులు, రక్షణ, సమానత్వంపై విద్యార్థినిలకు వివరించారు. రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మహిళాసాధికారిక ఎంతో ముఖ్యమైందన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పులివెందుల అరటి కోల్డ్ స్టోరేజ్ ప్యాకింగ్ సెంటర్లు లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం

### టెండర్లు జారీ చేసిన మార్కెటింగ్ శాఖ

రాజంపేట అర్బన్, మార్చి 07, ప్రభాతవార్త:

జగన్ హయాంలో పులివెందుల మండలం బ్రాహ్మణపల్లెలో 12కోట్ల వ్యయంతో ఏర్పాటుచేసిన అరటి ప్యాక్ హౌస్ కోల్డ్ స్టోరేజ్ ప్యాకింగ్ యూనిట్లను అందుబాటులోకి తీసుకురావాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. జగన్ హయాంలో సుమారు 80శాతం పనులు పూర్తి అయినా ఇంకా జనరేటర్‌లు, నీటి వసతి తదితర పనులు పెండింగ్‌లో పడ్డాయి. వీటన్నింటిని పూర్తి చేసి కోల్డ్ స్టోరేజ్ కేంద్రాన్ని ప్యాకింగ్ యూనిట్‌తో పాటు లీజ్‌కు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర మార్కెటింగ్ విభాగం ఎస్ఈ శుక్రవారం టెండర్ ఉత్తర్వులు జారీ చేశారు. 125మెట్రిక్ టన్నుల ప్రీ కూలింగ్ సామర్థ్యంతో 600మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజ్ ఛాంబర్‌ను ఏర్పాటుచేశారు. దీన్ని లీజుకు ఇచ్చేందుకు టెండర్ ఉత్వర్వులు జారీ అయ్యాయి. పులివెందుల ప్రాంతంలో 15వేల ఎకరాల్లో అరటి, 50వేల ఎకరాల్లో చీని తోటలు సాగు చేసి ఉన్నారు. అరటి, చీని రైతులకు ప్యాకింగ్ కేంద్రం, కోల్డ్ స్టోరేజ్ వల్ల ఎంతో ఉపయోగంగా ఉంటుంది. దీన్ని ప్రైవేట్‌కు లీజు పద్ధతిన అప్పగించినట్లు అయితే రైతులకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

## లింగ నిర్ధారణ చట్టరిత్యా నేరం

దువ్వూరు, మార్చి 07, ప్రభాతవార్త:




గర్బంతో ఉన్న సమయంలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆడా మగా అని తెలుసుకొని భ్రూణ హత్యకు పాల్పడటం చట్టరిత్యా నేరం అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతకుంట, మీర్జాఖాన్ పల్లె గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధబ్బంగా అంగన్ వాడీ కేంద్రాల్లో మహిళలకు చట్టాలు, హక్కులను గురించి తెలియజేశారు. భారతదేశంలో మహిళలు గౌరవండా ఉండేందుకు స్వేచ్ఛ సమాజాన్ని కాపాడేందుకు వివిధ రకాల చట్టాలు రూపొందించిందన్నారు. అందులో భాగంగానే 1994వ సంవత్సరంలో లింగ నిర్ధారణ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. అలాగే బాల్య వివాహాలు, గృహహింస, లింగనిర్ధారణ, మహిళలకు ఆస్థి హక్కు తదితర చట్టాలను గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్వేత, విమల తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

దువ్వూరు, మార్చి 07, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గుడిపాడు గ్రామ సమీపంలో కడప-కర్నూల్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తుమ్మల మల్లికార్జున్ రెడ్డి(38) మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి..గుడిపాడుకు చెందిన మల్లికార్జున రెడ్డి తన పనుల నిమిత్తం దువ్వూరుకు వచ్చి గుడిపాడుకు వెళుతుండగా జాతీయ రహదారిపై గుడిపాడు సమీపంలో మోటార్‌సైకిల్‌పై వెళుతూ అదుపు తప్పి డివైడర్‌పై పడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. ఇతనికి భార్య, ఇద్దరు సంతానం ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

## నిమ్మనపల్లిలో మహిళపై అత్యాచారం

నిమ్మనపల్లి, మార్చి 7 ప్రభాతవార్త

నిమ్మనపల్లి మండలం తవలం పంచాయతీలో ఓ వివాహితపై ఫిబ్రవరి 27న అత్యాచారం జరిపినట్లు మదనపల్లి సిఐ సత్యనారాయణ తెలిపారు ఆయన తెలిపిన వివరాలు ప్రకారం తవలం పంచాయతీ నాయనవారి పల్లికి చెందిన బొంగ శిరీష (20)ను తమ ఇంటి నుంచి సమీపంలోని నల్లం వారి పల్లెలో పాలు అమ్మి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో పొలాల వద్ద నల్లం వారి పల్లికి చెందిన పల్లపు నాగేంద్ర దేవరింటి సురేంద్ర అనే ఇద్దరు ఆమెను అడ్డగించి మానభంగం చేశారని ఆమె రిపోర్టు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిప్పేస్వామితో పాటు పోలీసులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

సుండుపల్లి, మార్చి 07, ప్రభాతవార్త:



మండలంలోని చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీలో బిజెపి మండల అధ్యక్షులు యస్.వి. రమణ గౌడ ఆధ్వర్యంలో గ్రామ పరిధి లోని మహిళలతో మహిళా దినోత్సవ ముందస్తు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు, అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని సూచించారు. గ్రామ పంచాయితీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రేపు( మార్చి 08) న ఘనంగా జరుపుకోవాలని అన్నారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకరయ్య మాట్లాడుతూ గ్రామంలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు జరిగినా విద్యార్థినిలు, మహిళలను యువకులు, పురుషులు వేధించిన, బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే కచ్చితంగా హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు ఫోన్ చేసి తెలియజేయల న్నారు. బీజేపీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చిన్నగొల్లపల్లి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వసతి భవనాల తొలగింపు

కాశినాయన ,మార్చి 7, ప్రభాతవార్త

మండలంలో వెలసిన శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమం వద్ద ఉన్న వసతి భవనాలను తొలగిస్తున్న ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారులు శుక్రవారం తొలగించారు. గత కొన్ని సంవత్సరాలుగా టైగర్ జోన్ లో ఆశ్రమం మరియు ఆశ్రమ భవనాలు ఉన్నాయంటూ ఆశ్రమ నిర్వాహకులకు నోటీసులు అందించడం జరిగిందని, ఇందులో భాగంగానే వాటిని కూల్చివేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలోభవనాలను కూల్చివేయొద్దు అంటూ అడ్డుకున్న స్వామీజీలు మరియు భక్తులు కోరారు. ధార్మిక సంస్థలకు బోర్డు ఏర్పాటు చేస్తానని చెప్పిన మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీనిపై స్పందించాలని కోరారు. కుటుంబ ప్రభుత్వం తక్షణమే స్పందించి వీటిని అడ్డుకోకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు గురి కావాల్సి ఉంటుందని పలువురు భక్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జ్యోతి క్షేత్రాన్ని రక్షించి భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా కాపాడాలని వేడుకుంటున్నామన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

సుండుపల్లి, మార్చి 07, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో జనసేన,కూటమి నేతలు జనసైనికులతో కలిసి ఛలో పిఠాపురం అనే పోస్టర్లు చేతపట్టుకుని నినాదాలు చేస్తూ.. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. మార్చి14వ తేదీన12వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి శ్రేణులు,మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య, మండల బలిజసంగం ప్రధాన కార్యదర్శి సి రామంజులు, నీటిసంగం అధ్యక్షులు టి. ఆనంద్ రెడ్డి, సుబ్బరాజు, మహ్మద్ రఫీక్, ఖాన్ భాష, సురేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.



## సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

రాయచోటి; మార్చి 7 ప్రభాతవార్త

మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆరోగ్యం కోసం మన రాయచోటి లోనే మదనపల్లి రోడ్ లో ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు 3000 వేల రూపాయలు విలువచేసే ఆరోగ్య పరీక్షలు కేవలం1199 లకు మాత్రమే మహిళా దినోత్సవం సందర్భంగా చేయబడునని చిన్న పిల్లల వైద్య నిపుణులు టి స్వాతి రెడ్డి ,స్త్రీమరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సి ఎస్ భువనేశ్వరి లు తెలిపారు ఈ చదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## శాస్త్రోక్తంగా మహా సంప్రోక్షణ

ఒంటిమిట్ట మార్చి 7 ప్రభాతవార్త



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మూడవరోజు శుక్రవారం మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. టీటీడీ ఆగమ సలహాదారులు మరియు ప్రధాన కంకణబట్టర్ శ్రీ రాజేష్ స్వామి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు సహస్ర కలశావాహన, రామ తారక హోమం, శ్రీమద్రామాయణ హోమం, పవమాన పంచసూక్త హోమములు, విమాన గోపురం ఛాయా స్నపనము, పరివార హోమములు, పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, చతుస్థానార్చనము, మూర్తి హోమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శని, ఆదివారాల్లోను రిజిస్ట్రేషన్లు

వేంపల్లి, మార్చి 07, ప్రభాతవార్త :

వేంపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శని, ఆదివారాలు రెండు రోజుల పాటు రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు సబ్ రిజిస్ట్రార్ ఈశ్వరయ్య తెలిపారు. ప్రతిరోజు లాగానే ఈ రోజుల్లో కూడా రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని చెప్పారు. రెవిన్యూ శాఖలో రీ సర్వే ద్వారా ఏర్పడిన ఎల్పీఎం నెంబర్లకు సంభందించి ప్రభుత్వం డిసెంబర్, జనవరి నెలలో నిర్వహించిన గ్రామ రెవిన్యూ సభలలో రైతుల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి గత 16 నెలలుగా రిజిస్ట్రేషన్లకు నోచుకోని ముత్తుకూరు, నాగూరు, రామిరెడ్డిపల్లి పెండ్లూరు, చీమలపెంట, సి.గొందిపల్లె,ఆమని విశ్వనాథపురం, అద్దాలమర్రి, అంజనేయపురం, గోనుమాకులపల్లె, తంగేడుపల్లె, మొయిళ్ళచెరువు గ్రామాలకు రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వం నుండి ఏటువంటి డీసీసీపీ లేఅవుట్ అప్రూవల్ లేకుండా యజమానులు ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఆయన తెలియజేసారు.

## మహిళల పాత్ర కీలకం

వేంపల్లి, మార్చి 07, ప్రభాతవార్త :



సమాజాన్ని తీర్చి దిద్దడంలో మహిళల పాత్ర కీలకం అని జడ్పీ ఉర్దూ ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పాటశాలలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవివిధ రంగాల్లో మహిళల పాత్ర ఏ విధంగా ఉన్నదో ఉదాహరణలతో వివరించి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ షాజిదా మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి తీసుకోవాల్సిన నియమాల గురించి తెలిపారు. మహిళలు సమాజానికి, కుటుంబానికి ఎనలేని సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యద్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడా విజయ శేఖర్ రెడ్డి కబద్దార్

సుండుపల్లె, మార్చి07, ప్రభాతవార్త:



వై ఎస్ ర్ పార్టీ కార్యాలయం నందుశుక్రవారం సాయంత్రం మండల వై సి పి కన్వీనర్ రామస్వామిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు విజయశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా నీకు ఎవరు వేసారు జగన్మోహన్ రాజు వేశాడా, బాలసుబ్రమణ్యం వేశాడా, లోకేష వేశాడా చెప్పాలని కనీసం వార్డు మెంబర్ కూడ కాదని,ఇంకోసారి మా పార్టీ నాయకుల పై అనుచిత వాక్యలు చేస్తే సహించ బోమని, అనుచిత వాక్యలు మానుకొని గౌరవప్రధమైన రాజకియం నడపాలని విరుచుకు పడ్డారు. జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఆరంరెడ్డి మాట్లాడుతు మేడా విజయ్ శేఖర్ రెడ్డి స్థాయిని మాట్లాడు తున్నారని, కూటమి పార్టీలను ఎదుర్కొని భారీ మెజారిటీతో గెలిచిన వ్యక్తి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అని తెలుసుకోవాలన్నారు. ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలతో ప్రజలలో నిత్యం ఉండేవారని,అలాంటి ప్రజా నాయకుడిపై అసత్య ఆరోపణలను నియోజకవర్గ ప్రజలు వ్యతిరేకిస్తున్నారనీ మండల మైనార్టీ నాయకుడు రెహమాన్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ కలీమ్ భాష, ఎంపీటీసీ నాగేశ్వరరావు, మజహర్ లతోపాటు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయురాలిపై దాడి

వేంపల్లి, మార్చి 07, ప్రభాతవార్త :

వేంపల్లి లోని తలిశెట్టి శేషమ్మ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయులుపై అదే పాఠశాలలో పని చేస్తున్న పిజిటి ఉపాధ్యాయుడు గురునాథ్ రెడ్డి దాడి చేశాడు. ఈ మేరకు శుక్రవారం మహిళా ఉపాధ్యాయులు అందరూ కలిసి వేంపల్లె పోలీసు స్టేషన్ లో దాడి చేసిన పిజిటి ఉపాధ్యాయుడు గురునాథ్ రెడ్డిపై పిర్యాదు చేశారు. మహిళా ఉపాధ్యాయినులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. విధుల నిమిత్తం పాఠశాలకు వస్తున్న క్రమంలో పిజిటి ఉపాధ్యాయుడు గురునాథ్ రెడ్డి తన కారును వేగంగా నడుపుకుంటూ బాలికల పాఠశాల ఆవరణంలో మహిళా ఉపాధ్యాయునులను ఆనుకొని తన వాహనాన్ని నడపడంతో అ మహిళా ఉపాధ్యాయునులు గురునాథ్ రెడ్డిని ప్రశ్నించారు. దీంతో ఒక్కొక్కరిపై దుర్భాషలాడు కున్నారు. అ తర్వాత గురునాథ్ రెడ్డి పాఠశాలలోని కార్యాలయం లోకి వెళ్లి నాగాంజలీ అనే హిందీ ఉపాధ్యాయురాలిని కాలితో తన్నడంతో పాటు క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలు ప్రభావతిని గొంతు పట్టుకుని నెట్టడం జరిగిందని చెప్పారు. అలాగే ఫిజికల్ సైన్స్ సహాయ ఉపాధ్యాయురాలు సునీతను కూడా గుద్దడం తో పాటు అసభ్య పదజాలంతో తిట్టడం జరిగిందని పిర్యాదులో పేర్కొన్నారు. పాఠశాలలో జరిగిన ఘర్షణ పంచాయతీ వేంపల్లె పోలీస్ స్టేషన్ కు చేరింది. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ కలిసి వేంపల్లె ఎస్ఐ రంగారావుకు గురుణాథ్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం గురునాథరెడ్డిని శిక్షించాలని మహిళా ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు.

## సోలార్ పీవీ ఇన్స్టాలర్ శిక్షణ కార్యక్రమానికి ధరఖాస్తులకు ఆహ్వానం

పులివెందుల రూరల్, మార్చి 07, ప్రభాతవార్త :

నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోలార్ ఎనర్జీ సహకారంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, పులివెందుల లో సోలార్ పీవీ ఇన్స్టాలర్ శిక్షణ ఇస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ రాకేశ్ తెలిపారు. నిరుద్యోగ యువతకు సోలార్ ఎనర్జీ నందు "సోలార్ పీవీ ఇంస్టాలర్ సూర్యమిత్ర" వృత్తి విద్యా కోర్సు నందు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, బీటెక్ పాస్ అయిన అభ్యర్థులకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, కావున ఆసక్తి కల అభ్యర్థులు మార్చ్ 10 వ తేదీ లోపు హాజరు కావాలని ఆయన కోరారు. సుమారు 90 రోజులపాటు శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజనం కల్పిస్తామని చెప్పారు. శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వబడును అర్హతలను బట్టి సోలార్ విద్యుత్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 99851 42155 , 9032382762 నంబర్ల పై సంప్రదించాలని తెలిపారు.

## పరారీలో ఉన్న ముద్దాయి అరెస్టు

**పెండ్లిమర్రి, మార్చి 7, ప్రభాతవార్త:**



2025వ మార్చి నెల 2వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో పెండ్లిమర్రి మండలం, గంగనపల్లె గ్రామంలో మృతురాలి నాగులుగారి లూర్దు మేరి (50) ఇంటిలో ఉండగా ఆమె భర్త సుబ్బరాయుడు మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వ లేదని తన భార్య మేరిని కొట్టి చంపాడు. మృతురాలి కుమార్తె నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెండ్లిమర్రి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. నాటి నుంచి పరారీలో ఉన్న ముద్దాయి రెవెన్యూ అధికారుల ద్వారా పెండ్లిమర్రి పీఎస్ నందు హాజరై తన నేరాన్ని అంగీకరించాడు. ముద్దాయిని జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం జుడిషియల్ మెజిస్ట్రేట్ 2వ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ మొదటి తరగతి వారి వద్దకు పంపుతున్నామని పెండ్లిమర్రి పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం చేస్తే చర్యలు తప్పవు

**సిద్దవటం, మార్చి 7, ప్రభాతవార్త:**



మండలంలోని ఉప్పరపల్లి గ్రామం శాఖరాజుపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 421/1, 424 ప్రభుత్వ స్థలంలో కొంత మంది భూమి చదును చేసి భూ కబ్జా యత్నం చేయడంతో శుక్రవారం ఇన్‌ఛార్జి మండల తహసీల్దార్ మాధవీలత ఆదేశాలతో ఆ ప్రాంతాన్ని వీఆర్వో శివశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తే చర్యలు తప్పవని సర్వే నెంబర్ 421/1, 424 ప్రభుత్వ స్థలంగా గుర్తించామని ఆ ప్రదేశాల్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆ ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ వెంకట సుబ్బయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**లక్కిరెడ్డిపల్లి మార్చి 07, ప్రభాతవార్త**



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మధ్యలో సర్పంచ్ చంద్రమ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవం ముందస్తు మహిళతో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించాలని, సూచించారు, చాలామంది మహిళలు మగవారితో పాటు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నరన్నారు. ప్రతి మహిళ డ్వాక్రా సంఘంలో సభ్యురాలుగా చేరాలని కోరారు. గ్రామ పంచాయితీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రేపు( మార్చి 8) న ఘనంగా జరుపుకోవాలని అన్నారు. సందర్భంగా మహిళలతో సర్పంచ్ చంద్రమ్మ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు టి. అనసూయమ్మ టి. సుగుణమ్మ అంగన్వాడి వర్కర్ నాగవేణి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## నేడే పీలేరులో జాతీయ లోక్ అదాలత్

**పీలేరు మార్చి 7 ప్రభాతవార్త ;**

పీలేరు కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు 9వ అదనపు జిల్లా జడ్జి, పీలేరు ఇంచార్జ్ 11 వదనపు జిల్లా జడ్జి డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీమార్గంలో పరిష్కరించుకోడానికి ఉపయోగపడుతుందన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించే కేసులకు తిరిగి అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని, దీన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని, శనివారం ఉదయం 10:30 నుండి సాయంత్రం వరకు కేసులు పరిష్కారానికి అవకాశం ఉంటుందని చెప్పారు. న్యాయవాదులు, పోలీస్ అధికారులు, ఈ జాతీయ లోక్ అదాలత్ కి సహకరించాలని తెలియజేశారు.

## తాగునీటి సమస్య సత్వరం పరిష్కారం

**రామాపురం మార్చి 07, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోనీ వాల్మీకిపురంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాదరెడ్డి తాగునీటి బోరు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాలనీవాసులు నీటి సమస్య ఇబ్బంది పడుతున్నాడంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకోవడంతో వెంటనే మంత్రి ఆదేశాలతో బోరు, మోటార్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, మహబూబ్ బాషా, చెన్న కృష్ణారెడ్డి, అన్నయ్య, కదిరెప్పనాయుడు, భవనం వెంకటరామిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన ద్విచక్ర వాహనం

**సిద్దవటం, మార్చి 7, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన సిద్దవటం బ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్న జి.వెంకట సుబ్బయ్య ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. బాధితుడు వెంకటసుబ్బయ్య వివరాల మేరకు నందిమండలం ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నానని గురువారం ఉదయం భాకరాపేట గ్రామంలో అవమీర్ మెకానిక్ షాపులో ద్విచక్ర వాహనం ఉంచి డ్యూటీకి వెళ్లానని సాయంత్రం 5 గంటలకు వచ్చే సరికి ద్విచక్ర వాహనం కనపడలేదని స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేశానన్నారు. స్థానిక ఏఎస్సై సుబ్బరామచంద్రను వివరణ కోరగా చోరీకి గురైన ద్విచక్ర వాహనంపై విచారిస్తున్నామని ఆ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో మంచినీటి సమస్య పరిష్కారం

**కలికిరి, మార్చి 7, ప్రభాతవార్త:**



పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాలతో మండలంలోని మర్రికుంట పల్లె పంచాయతీ పెద్దపల్లెలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ మంచినీటి సమస్యను పరిష్కరించారు. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు మరమ్మతులకు గురి కావడంతో గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో శుక్రవారం స్థానిక సర్పంచ్ పెద్దపల్లెలో కొత్త బోరు మోటారు అమర్చి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించారు. ఈ కొత్త బోరు మోటారు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శైలేంద్ర, ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో కొత్త బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవాజ్ బాషా, పంచాయతీ ఉప సర్పంచ్ నాగముణెమ్మ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పీలేరు మార్చి 7 ప్రభాతవార్త :**

సహకార కేంద్ర బ్యాంక్ సౌలభ్యంతో పీలేరు శాఖ నందు అవన్నీ డిపాజిట్ పథకం ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు బ్యాంక్ మేనేజర్ త్యాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు కావున ఖాతాదారులు ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనిష్ట డిపాజిట్ 10,000 స్వీకరించబడుతుందని తెలిపారు డిపాజిట్ చేసినవారికి డిపిసి జీసీ ఇన్సూరెన్స్ సౌకర్యం కలదు అన్నారు. ఈ పథకం శుక్రవారం నుంచి ఈ నెల ఆఖరి వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఇంటింటా సర్వేను పక్కడ్బదీగా నిర్వహించాలి

**రామసముద్రం మార్చి7 ప్రభాతవార్త**



మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను పక్కడ్బదీగా నిర్వహించాలని ఎంపిడిఓ భానుప్రసాద్ తెలిపారు. శుక్రవారం చెంబకూరు పంచాయతీలో జరుగుతున్న సర్వే తీరును ఎంపిడిఓ పరిశీలించారు. సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి సచివాలయం సిబ్బంది చేస్తున్న సర్వేప్రక్రియను పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ మంజూరు చేయండి

**రైల్వేకోడూరు మార్చి 7 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు సరిగా లేవని అదేవిధంగా సిబ్బంది ముఖ్యంగా ఈ ప్రాంతం నందు షుగర్ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ ఎంతో అవసరం ఉందని దీనిపై సంబంధిత మంత్రి ద్వారా డయాలసిస్ కేంద్రాన్ని రైల్వే కోడూరుకు ఏర్పాటు చేయవలసిందిగా శుక్రవారం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ ప్రస్తావించారు. నియోజకవర్గంలో 50 పడకల ఆసుపత్రిలో సరైన వసతుల లేకపోవడం దానిపై అసెంబ్లీలో ఆరవ శ్రీధర్ చర్చించడం ఒకింత శుభ పరిణామమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఉచిత టైలరింగ్‌కు అప్లై చేసుకోండి

**పెనగలూరు, మార్చి 7, ప్రభాతవార్త:**

మండలంలోని అర్హత గల మహిళ అభ్యర్థులు కుట్టు మిషన్ శిక్షణకు అప్లై చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు ఈ ప్రకటనలో ఆయన ఆడవారికి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అవసరమైన వారు మండల పరిషత్ కార్యాలయం నందు ఆధార్ కార్డు, రేషన్‌కార్డు సంబంధించిన ధ్రువీకరణపత్రం తీసుకొని మండల పరిషత్ కార్యాలయం నందు సోమవారం దరఖాస్తు నమోదు చేసుకో వాల్సిందిగా కోరారు.

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**పెనగలూరు, మార్చి 7, ప్రభాతవార్త :**

మండలంలోని ఆదర్శ పాఠశాలలో జిల్లా అంధత్వా నివారణ నిర్వహించారు. వీరిలో దృష్టిలోపమున్న 37 మంది విద్యార్థులకు కళ్ళ అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సహజ బ్లెస్సి, స్థానిక ఆసుపత్రి సిబ్బంది, కంటివైద్యులు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య కళావేదిక జాతీయ పురస్కారం (2025)

**మైదుకూరు, మార్చి 07, ప్రభాతవార్త:**



ప్రముఖ కథారచయిత తవ్వా ఓబుల్ రెడ్డి రచించిన"కదుపాత్రంకథాసంపుటికి కొనిరెడ్డిఫౌండేషన్‌చదువుల సాహిత్యకళావేదిక జాతీయ పురస్కారం (2025) లభించింది. వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరులోని ఎస్ కె. ఫంక్షన్ హాలులో జరిగే సభా కార్యక్రమంలో తవ్వా ఓబుల్‌రెడ్డి ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. గతంలో వీరు రచించిన గండికోట పుస్తకానికి రాష్ట్రప్రభుత్వ ఉత్తమ రచయిత అవార్డును, తెలుగు పౌరుషం పుస్తకానికి రాష్ట్రప్రభుత్వ గిడుగు రామమూర్తి పురస్కారాన్ని, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఓబుల్ రెడ్డి అందుకున్నారు. కడపకథ, రాయలసీమ వైభవం పుస్తకాలకు సంపాదకత్వం వహించారు. కొనిరెడ్డిఫౌండేషన్‌చదువుల సాహిత్యకళావేదిక కథ, కవిత, బాలసాహిత్యం ప్రక్రియల్లో జాతీయ పురస్కారాలను తొలిసారిగా ఈ ఏడాది అందచేస్తోంది.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

**ముద్దనూరు, మార్చి 7,ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముద్దనూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని ఎండిఓ ముకుందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గెలుపొందిన ఉద్యోగినులకు బహుమతులు ప్రధానం చేశారు. అలాగే జిల్లా స్థాయిలో ఉత్తమ మహిళా ఉద్యోగినిగా నామినేట్ అయిన పరిపాలనా అధికారి పరిపూర్ణ అరుంధతిని ఎండిఓ, సిబ్బంది అభినందించారు. శనివారం కడపలో జరిగే కార్యక్రమంలో జిల్లా అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబార్డినేట్స్ సుబ్బమ్మ, రంగనాయకమ్మ, లక్ష్మి, కుమారి, కో ఆర్డినేటర్ కరిమున్నీసా బేగం పాల్గొన్నారు.

## డీఎస్పీకి ఘనసత్కారం

**ప్రొద్దుటూరు మార్చి 7 ప్రభాతవార్త**



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్,నేషనల్ చైర్మన్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డిఎస్పి పుతి భావనను శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి భావన పుతి మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళల విజయాలను గుర్తించడం,లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. లోకాసమస్త హ్యూమన్ రైట్స్ రాయలసీమ జిల్లాల విభాగ జనరల్ సెక్రెటరీ జె.శ్రీనివాసులు, మహిళా విభాగ జనరల్ సెక్రెటరీ ఆర్.రెడ్డి ప్రసన్న, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ డి.చౌడేశ్వరరావు, వై మధుసూదన్ రెడ్డి, పి.రామచంద్ర, కడప జిల్లా చైర్మన్ పి.వెంకట్ యాదవ్, డైరెక్టర్ ఎన్.సి.ఓబులయ్యలు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా మహిళలు పురుషులతో సమానంగా హక్కులు కలిగి ఉన్నారని, మహిళలు వారి పిల్లలకు సమాజం పట్ల అవగాహన కల్పించి ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ పొద్దుటూరు పట్టణ చైర్మన్ సుధీర్‌కుమార్, నియోజకవర్గ చైర్మన్ జె చంటి, సభ్యులు సి. కళ్యాణ్, పి.నరసింహ, ఇ వెంకటసుబ్బయ్య, ఆర్ గురునందన్, ఎ.వి సుబ్బయ్య, ఎమ్.సుచరిత, ఎస్.సుదర్శన్, ఎస్.కేశమ్మ, పి సుమలత, పి సుజాత, వర్దిని తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల నియామకం

**కడప లీగల్, మార్చి 7, ప్రభాతవార్త:**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ, ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం (ఎల్ఏడీసీఎస్) న్యాయవాదులను నియమించడం జరిగింది. ఈ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శాంత, ఎం.వినయ్‌కుమార్ మరియు శ్రీమతి ఎం.చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిళ్లుగా పి.మనోహర్, ఎం.సౌజన్య, ఎన్.నీలకంఠేశ్వరరెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్ రవితేజ, ప్రవీణ్‌కుమార్ నియమించబడ్డారు. వీరు కోర్టులలో లీగల్ ఎయిడ్‌కు సంబంధించిన క్రిమినల్ కేసులను పరిష్కరిస్తూ ఉంటారు.

### నేడే జాతీయ లోక్ అదాలత్

జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో శనివారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. కడప నందు 5, ప్రొద్దుటూరు 3, రాజంపేట 3, రాయచోటి 2, బద్వేలు 2, జమ్మలమడుగు 1 బెంచీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరింత సమాచారం కోసం 08562-258622, 244622 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

## ఆవులు,గేదెలకు గాలి కుంటు టీకాలు

**ముద్దనూరు, మార్చి 7,ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తపల్లి గ్రామములో ఆవులకు, గేదెలకు గాలి కుంటు టీకాలను శుక్రవారంనాడు వేయడము జరిగిందని పశువైద్యాధికారి డా. వాసా శ్రీనివాస తెలిపారు. పెయ్యి దూడలకు బ్రూసెల్లా టీకాలు వేశామని, మండలంలోని ప్రతి పాడి రైతులు వారి ఆవులకు, గేదెలకు కచ్చితంగా గాలికుంటు టీకాలు వేసుకోవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిమల్ హస్బెండ్రి అసిస్టెంట్స్ లావణ్య, శశిరేఖ, అటెండర్ వీరేంద్ర పాల్గొన్నారు.

## అక్రమ భూముల రీ సర్వే 60 శాతం పూర్తి

**పీలేరు, మార్చి 07 ప్రభాతవార్తః**



అప్‌లోడ్ చేస్తున్న రెవెన్యూ అధికారులు

అక్రమ భూములపై గత వారం రోజులుగా జరుగుతున్న రీ సర్వే కార్యక్రమం 60 శాతం పూర్తి కావస్తున్నదని రీ సర్వే డిప్యూటేషన్‌పై కలికిరి డి.టి. నవీన్ పీలేరు పట్టణంలో రీ సర్వే నిర్వహించారు. ఆయన ఇప్పటి వరకు 60 శాతం పూర్తైందని అయితే చేసిన సర్వేని మళ్లీ మళ్లీ చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు. స్కెచ్‌లు, పాతరికార్డులను పరిశీలించడమే కాకుండా గతంలో మదనపల్లె సబ్ కలెక్టర్ జాహ్నవి చేసిన సర్వే విభాగాలను కూడా అనుసరించి కొత్తగా ఏదైనాఅక్రమంగా ఆక్రమించుకున్న భూమి తేలితే అది కూడా వాటిపై కూడా పూర్తి సమాచారం సేకరించి నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఇప్పటికే పరిశీలించిన భూముల వివరాలు కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేశామన్నారు.

## అర్జీలు పరిష్కారంలో ముందంజ

**పీలేరు, మార్చి 07 ప్రభాతవార్తః**



రైతులతో చర్చిస్తున్న వీఆర్వో ఇమ్రాన్

గతంలో జరిగిన రెవెన్యూ సదస్సులో యర్రగుంటపల్లె గ్రామానికి సంబంధించి గ్రామ ప్రజలు అనేక భూ సమస్యలపై సదస్సులో 75 అర్జీల రూపంలో ఇచ్చారని ఇప్పటివరకు 75 అర్జీలలో సుమారు 70 అర్జీలను పరిష్కరించామని మిగిలిన అర్జీలను కూడా పరిష్కరించి రెవెన్యూ సమస్యలపై వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేసేవిధంగా ప్రయత్నిస్తానన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**పెనగలూరు, మార్చ్ 07, ప్రభాతవార్త:**



మండలంలోని ప్రజలు ముఖ్యంగా బ్యాంకు నందు అకౌంట్ కలిగి ఉన్నవారు సైబర్ నేరగాళ్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ సురేష్ ప్రకటనలో తెలిపారు శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఉన్న స్టేట్ బ్యాంక్ నందు బ్యాంక్ కస్టమర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఫేక్ ఫోన్ కాల్స్ పట్ల వ్యవహరించాల్సిన తీరు పైన పలు సూచనలు చేశారు. ఎవరైనా కొత్త వ్యక్తులు ఫోన్ చేసి తమ బ్యాంకు వివరాలు మరియు ఓటిపి చెప్పండి అని అడిగితే చెప్పకూడదన్నారు. వెంటనే ఈ విషయాన్ని బ్యాంకు సిబ్బందికి మరియు పోలీసు సిబ్బందికి తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, అలాగే విశ్రాంత ఉద్యోగులు పంతగాని వెంకటస్వామి, రామకృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే... బియ్యం వ్యాపారం.

**మైదుకూరు, మార్చి 07, ప్రభాతవార్త:**



మాడ్రన్ రైస్ మిల్ ప్రొప్రైటర్ సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ వ్యాపార రంగంలో గత 25 సంవత్సరాల నుండి ధాన్యం కొని బియ్యం అమ్ముకునే వ్యాపారం రైస్ మిల్ నందు చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరంలో గవర్నమెంట్ రైస్ టెండరింగ్ తీసుకువచ్చింది ఆ విధానంతో ప్రభుత్వానికి డబ్బు చెల్లించి రైస్ మిల్ నందు పాలిష్ చేసి ఎక్కడైతే మార్కెట్ ఉంటే అక్కడ వెసులుబాటు అనేది గవర్నమెంట్ ఇచ్చింది. ఒకప్పుడు ఫుడ్ గ్రౌండ్ సిస్టమ్ లైసెన్స్ ఉన్నది. ఆ చట్టం తీసేసి గవర్నమెంట్ తరువాత ఇండియాలో దాన్యం ఎక్కడైనా కొనవచ్చు అమ్మవచ్చు కాకుంటే డాక్యుమెంటేషన్ కరెక్ట్‌గా ఉండాలి గవర్నమెంట్ నియమ నిబంధనలు ఏ మిల్లర్లు అయినా పాటించాలి. అందులో లోబడి నేను మార్కెట్ చేయడం జరుగుతుంది. కొందరు వ్యక్తులు నా వ్యాపారంపై అనవసర కంప్లైంట్ చేస్తే అప్పుడు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులు కూడా చేశారు. వాళ్లు పరిశీలించి నా రికార్డులు కరెక్ట్ గా ఉన్నాయని విచారణ చేసి వెళ్లారు. మీడియా ద్వారా అధికారులకు, నాపై కంప్లైంట్ చేస్తున్న మిత్రులకు తెలియజేస్తున్న వ్యాపారం డాక్యుమెంట్ ద్వారా ప్రభుత్వ అనుమతులతో నియమ నిబంధనలు పాటిస్తూ వ్యాపారం చేస్తున్నాను. టెండర్ ప్రకారంగా మేము ఆన్లైన్లో కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఆర్వోలో ఉన్నాయి. ఈ కాపీలు మీడియా మిత్రులకు ఇవ్వడం జరిగింది.

## ఆర్థిక అభివృద్ధిలో మహిళా శక్తిదే అగ్ర పీఠం

**తంబళ్లపల్లె మార్చి 7 ప్రభాతవార్త ః**



బహుమతులు అందజేస్తున్న అధికారులు

భవిష్యత్తులో ప్రతి కుటుంబ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో మహిళా శక్తి దే అగ్ర పీఠంగా నిలవాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ హరినాథ్ గుప్త పిలుపునిచ్చారు. శుక్రవారం ఐకెపి కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళలకు రంగవల్లుల పోటీలు, మ్యూజిక్ చైర్స్, పాటలు, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. అనంతం ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏపీవో అంజనప్ప, మేనేజర్ గుప్తా, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మమ్మలు నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమని మహిళల తమ హక్కులను పరిరక్షించుకుంటూ అన్ని రంగాలలో ముందుకు రావాలని సూచించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు బ్యాంకు మేనేజర్, ఎంపీడీవో, ఏపీఎం, ఏపీవోలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు నాగేంద్ర నాయుడు, సీసీలు కత్తి నర్సింహులు ,ఆదిలక్ష్మి, రమణ, మండలం మండలంలోని సంఘమిత్రలు, వివో సభ్యులు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం లక్షరూపాయలు నష్టం

**రామసముద్రం మార్చి7 ప్రభాతవార్త**

మండలం కమ్మవారి పల్లె గ్రామం లో గడ్డివామి దగ్ధం లక్షమరూపాయలు ఆస్తినష్టం స్థానికుల కథనం ప్రకారం కమ్మవారి పల్లె గ్రామానికి చెందిన వడ్లమూడి లక్ష్మన్న తన సొంత స్థలంలో గడ్డివామిని ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం ప్రమాదవశాత్తు గడ్డివామి, రాతికుసాలు, కట్టెలు దగ్ధం అయ్యాయి. గ్రామస్తులుమంటలను ఆర్పేప్రయత్నం చేయగా అప్పటికే గడ్డి వామి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో లక్ష మేరా నష్టం వాటిల్లందని రైతువాపోయాడు. ప్రభుత్వం ఆదుకోవాలని లక్ష్మన్న కోరుకున్నాడు.అలాగే మండల కేంద్రం లో దుర్గలమ్మ ఆలయం దగ్గర శుక్రవారం నీలగిరి తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం తో మంటలు ఎగిసి పడుతున్నాయి. రైతుకు తీవ్రనష్టం వాటిల్లింది.

## భేటీ బచావో భేటీ పడావో



**తొండూరు మార్చి 7 (ప్రభాతవార్త):**

మండలంలోని మల్లేల గ్రామ అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రమణమ్మ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ పిల్లల శాతం గణనీయంగా తగ్గుతుందని అక్రమ గర్భస్రావాలు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. కావున అక్రమ గర్భస్రావాలకు సంబందించి సమాచారం సంబంధిత అధికారులకి తెలియచేయాలని లేదా 104 కాల్ సెంటర్‌కి తెలియ చేయాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య నగర్‌లో సిమెంట్ రహదారి ప్రారంభం

**పీలేరు మార్చి 7 ప్రభాతవార్త :**



సిమెంట్ రహదారిని ప్రారంభిస్తున్న దృశ్యం

పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి చొరవతో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పీలేరు శివారు సూర్యనగర్‌లో సిమెంట్ రహదారిని ప్రారంభించారు. ఈ రహదారి అండర్ డ్రైనేజ్ కాలువ అభివృద్ధిలో భాగంగా నిర్మించబడింది. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నియోజకవర్గం మొత్తం సమగ్ర అభివృద్ధికి శాసనసభ్యులు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి సురేంద్రతోపాటు హెడ్ కానిస్టేబుల్ చక్రవర్తి, కానిస్టేబుల్ చంద్ర, సూర్యనగర్ ప్రాంత ప్రజలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీలకతీతంగా ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు

## వేతనాలు ఇవ్వాలని ప్రకటించడం అభినందనీయం

**పీలేరు మార్చి 7 ప్రభాతవార్త:**



పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

వాటర్‌ప్లాంట్స్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని అసెంబ్లీలో శాసనసభ్యులు కిషోర్‌కుమార్‌రెడ్డి సంబంధిత మంత్రి వర్గాన్ని కోరడం సంతోషాన్ని వ్యక్తం వ్యక్తం చేసారు. పీలేరు పట్టణంలోని కటువ కాలువ వీధిలో ఉన్న వాటర్‌ప్లాంట్ దగ్గర పలువురు వాటర్‌మాన్ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీలేరు మండల తెలుగు యువతఅధ్యక్షులు నల్లారి రియాజ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మరమ్మతులకు గురైన వాటర్‌ప్లాంట్స్‌ను మెయింటెనెన్స్ చేయలేక వేతనాలు ఇవ్వలేక గాలికి వదిలేసారని, అలాంటి సమయంలో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి వేతనాలు లేక అల్లాడుతున్న వాటర్‌మేన్ లకు వేతనాలు ఇవ్వాలని, అలాగే వాటర్ ప్లాంట్స్ పంచాయతీ శాఖ పరిధిలో ఉంచాలని అసెంబ్లీలో సంబంధిత మంత్రివర్గాన్ని కోరడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాగరత్నమ్మ, చంద్రమ్మ, లక్ష్మి, నందిని, అహ్మద్, ఖాజా, రెడ్డి, షఫీ, ఖాలిద్, అమనుల్లా, అశోక్, భాస్కర్, రెడ్డి బషీర్ చాన్ బాషా ఫయాజ్, గౌస్ బాషా, గోవర్ధన్, మల్లికార్జున నసీర్ అహ్మద్ ప్రసాద్ రాజశేఖర్ రమేష్ షౌకత్ అలీ, ఏడుకొండలు, వెంకటచలపతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు వాటర్ ప్లాంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ఎం విద్యార్థుల సేవ అభినందనీయం

**కడప మార్చి 7 ప్రభాతవార్త:**



స్థానిక కెయస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రమాదకరమైన రోడ్డును శుభ్రం చేశారు. రాయచోటి పులివెందుల రింగ్‌రోడ్డు వద్ద రైల్వే బ్రిడ్జి సమీపంలో చెల్లాచెదురుగా పడి ఉన్న రాళ్ల కారణంగా ప్రమాదకరమైన రోడ్డును శుక్రవారం సుమారు 25 మంది విద్యార్థులు శుభ్రం చేశారు. రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న రాళ్ల కారణంగా ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారింది. కనీసం 15 మోటార్‌సైకిల్ ప్రమాదాలు జరిగాయి. ప్రమాదకరమైన రహదారి నుండి కంకర రాళ్ళను తొలగించడం ద్వారా, విద్యార్థులు ఈ సమస్యాత్మక ప్రాంతంలో మరిన్ని ప్రమాదాలను నివారించే అవకాశం ఉంది. స్థానిక మౌలిక సదుపాయాలు, భద్రతా సమస్యలను పరిష్కరించడంలో విద్యార్థి సమూహం ఈ సమాజ సేవా ప్రయత్నం చూపిస్తుంది. ప్రజాభద్రత ప్రమాదంలో ఉన్నప్పుడు, ప్రత్యేకించి ప్రత్యక్ష చర్య ద్వారా విద్యార్థులు సమాజ సంక్షేమానికి ఎలా దోహదం చేయగలరో ఈ చొరవ సానుకూల ఉదాహరణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథ్‌రెడ్డికి డాక్టరేట్

**కడప కార్పొరేషన్ మార్చి 7 ప్రభాతవార్త:**



జేఎన్‌టీయూ అనంతపురం సివిల్ ఇంజినీరింగ్ పరిశోధకులు పోలి సాయినాథ్ రెడ్డి డాక్టరేట్ పొందారు. క్వాంటిఫైయింగ్ ఫ్లడ్ ఎక్స్‌పోజర్ ఇన్ నందిగామ ఆంధ్రప్రదేశ్ యూజింగ్ హైడ్రోలాజిక్ అండ్ హైడ్రాలిక్ మోడల్స్ అనే అంశంపై ప్రొఫెసర్ ఆర్.భవాని పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం నంద్యాల ఈఎస్సీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఇంతకు ముందు ఐఐటీ మద్రాస్ నుండి ఎమ్.టెక్ పూర్తి చేశారు. సాయినాథ్ రెడ్డి కడప జిల్లా, ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట గ్రామానికి చెందినవారు.

## మహిళా సాధికారతను ప్రోత్సహించాలి

**రాయచోటి, మార్చి 7 ప్రభాతవార్త**



అన్ని రంగాలలో మహిళా సాధికారతను సాధించే దిశగా మహిళల స్వతంత్ర నిర్ణయాలను ప్రోత్సహించాలని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఎస్డివిఎస్ జగదీష్ అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాయచోటి ప్రధాన బ్రాంచ్ నందు సాయి ప్రశాంత్ హాస్పిటల్ మరియు డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారు సంయుక్తంగా ఖాతాదారులు మరియు ఇతరులు దాదాపు 200 మందికి ఉచితంగా జనరల్ హెల్త్ చెకప్, కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ వీరాంజనేయులు ఈ వైద్య పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు బహుముఖ పాత్రలు పోషిస్తూ అన్ని రంగాలలో తమ సత్తా చాటుతున్నారని చెప్పారు. ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చీఫ్ మేనేజర్ మరియు బ్యాంకు సిబ్బందికి ఖాతాదారులు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఆంజనేయులు, ఏఎల్డిఎం వన్నూరు భాష, బ్యాంకు,ఆసుపత్రి సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

